శ్రీ పాట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ఘనంగా శ్రీ సీతా రామల కళ్యాణ మహోత్సవం

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ జేమ్స్ గార్డెన్ నందు సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు కొండ శ్రీనివాసరెడ్డి, జక్కం శ్రీనివాసరెడ్డి, జెడ్ ఎస్ఆర్ కంజి వరం నాగేంద్రరావు, అమర శివకుమార్, నీడలి ప్రసాద్, మొదలగు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కలెక్టర్‌కు కోటి రూపాయల చెక్కును అందచేసిన గంటా రవితేజ

- నెల్లూరులో బీసీ భవనానికి కోటి విరాళం ఇచ్చిన మంత్రి నారాయణ
- కాపు భవనానికి 2 కోట్లు, షాదీ మంజిల్‌కి 50 లక్షలు, నేడు బీసీ భవనానికి కోటి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి మంత్రి నారాయణ నిరంతరం శ్రమిస్తున్నారు. గతంలో కాపు భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు, షాదీ మంజిల్‌కి 50 లక్షలు భారీ విరాళం ప్రకటించి తన ఉదారతను చాటుకున్న ఆయన నేడు బీసీ భవన నిర్మాణ పనుల కోసం కోటి రూపాయల విరాళం అందచేశారు. మంత్రి నారాయణ అల్లుడు గంటా రవితేజ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పలువురు బీసీ నాయకులతో కలిసి కోటి రూపాయల చెక్కును శుక్రవారం కలెక్టర్ హిమాన్షు శుక్లకు అందజేసారు. సమాజంలోని అన్ని వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు అందుబాటులో ఉండాలన్నదే తమ ఆశయమని గంటా రవి తేజ పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు సామాజిక భవనాల నిర్మాణానికి మంత్రి నారాయణ అందిస్తున్న చేయూత పట్ల జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత అశోక్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, సిటీ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి నారాయణ

కూలిపోయిన ఇంటిని అతి తక్కువ కాలంలోనే పునర్నిర్మించి ఇచ్చిన మంత్రి
నెల రోజుల్లోనే పేదవాడికి సొంతింటి కల సాకారం
మంత్రి ఔదార్యం పట్ల సర్వత్రా హర్షం
ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన P4 విధానంతోనే పేదరిక నిర్మూలన
మంత్రి నారాయణ

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం : మంత్రి నారాయణ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో కూలిపోయిన ఇంటిని సొంత నిధులతో పునర్నిర్మించి ఇచ్చి పేద మై నారిటీ కుటుంబానికి అండగా నిలిచారు. మానవత్వాన్ని చాటుకున్నారు. నెల్లూరు నగరంలోని 53వ డివిజన్ వారధి సెంటర్ వద్ద గతనెలలో ప్రమాదవశాత్తు డ్రైనేజీ ట్యాంకర్ ఢీకొని ఇల్లు కోల్పోయిన మోలాలి కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు .నెల రోజుల్లోనే కొత్త ఇంటిని నిర్మించి శుక్రవారం గృహప్రవేశం చేయించారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన P4 ద్వారా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పేదరికం నుండి విముక్తి పొందాలంటే నాణ్యమైన విద్యే మార్గమని, అందుకే నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి కంటే మిన్నగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ

మానవత్వం ఉన్న గొప్ప నాయకుడు మంత్రి నారాయణ అని, ఆయన మాట ఇస్తే తప్పరని కొనియాడారు. నెల రోజుల క్రితం 53వ డివిజన్ వారధి సెంటర్ షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో లారీ దూసుకెళ్లి ఇల్లు కోల్పోయిన పేద ముస్లిం మైనారిటీ కుటుంబానికి, మంత్రి తన సొంత నిధులతో కేవలం నెల రోజుల్లోనే పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. రాజకీయాల్లో ఇలాంటి నిబద్ధత గల నాయకులు అరుదుగా ఉంటారని, ఆపదలో ఉన్న పేదవాడికి నీడ కల్పించిన మంత్రి నారాయణని నెల్లూరు ప్రజలందరూ ఆశీర్వదించాలని రూప్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కమిషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్ ,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సీఎం పర్యటన ఏర్పాట్లు

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యేలు

వింజమూరు, మార్చి 27, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వింజమూరుకు రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను శరవేగంగా జరుపుతున్నారు. అందులో భాగంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. ముందుగా హెలిప్యాడ్ స్థలాన్ని పరివీలించి తగు సూచనలు ఇచ్చారు. అదే విధంగా పాతూరు చెరువు కట్ట సుందరీకరణ పనులను అలాగే ప్రజా వేదిక బహిరంగ సభా ప్రాంతాన్ని అలాగే చిల్డ్రన్ పార్కు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ప్రజా వేదికకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. అదే విధంగా వీఐపీలు వచ్చేందుకు అలాగే వాహన పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, మాజీ జడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్సీ రమణారెడ్డి, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసులు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, కేఎస్ నాయుడు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, పి.మాల్యాద్రి, కాటం రమణారెడ్డి, పాముల సుబ్బారాయుడు, కటకం ప్రసన్న కుమార్, తిరుపతి ఆచారి, యారం కృష్ణయ్య, ముంతా శ్రీనివాసులు, దిద్దిగుంట శ్రీనివాసులు, దొరస్వామి నాయుడు, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో ఘనంగా శ్రీ సీతా రామల కళ్యాణ మహోత్సవం

- హాజరైన జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల దంపతులు



నెల్లూరు క్రైమ్, మార్చి 27, ప్రభాతవార్త: శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ క్వార్టర్స్ వద్ద గల పురాతన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ దా. అజిత వేజెండ్ల దంపతులు, అడిషనల్ ఎస్.పి సిహెచ్. సౌజన్య దంపతులు కలిసి పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణంలో పీటలపై కూర్చుని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణ ఘట్టం కనుల పండువగా సాగింది. జిల్లా ఎస్పీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కార్యనిర్వాహక బృందాన్ని, ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఈ కళ్యాణంలో పాల్గొన్న పోలీస్ కుటుంబాలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న బాలలను జిల్లా ఎస్పీ సన్మానించి బహుమతులు అందజేశారు. టౌన్ ఏఎస్పి దీక్ష, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పీ చంద్ర మోహన్, ఏఓ చంద్రమౌళి, కార్యనిర్వాహకులు కుమారస్వామి బృందం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి, మార్చి 27 ప్రభాతవార్త : శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని జనతాపేట, వెంగళరావునగర్‌లో ఉన్న పూర్ణక్లాత్‌మార్కెట్ ముసునూరు బలిజ పాలెం సత్యనారాయణ స్వామి గుడిలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. సీతారామలక్ష్మణ సమేత కొదండరామస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ తటపర్తి వాసు, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

కళ్యాణం.... కమనీయం....రమణీయం....

- నేత్ర పర్వంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం
- స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన కోటంరెడ్డి సుజితమ్మ

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-విద్య : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని రామ మందిరాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శబరి శ్రీమారక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా సాగింది. వేలమంది భక్తులు ఈ కళ్యాణవేడుకల్లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు, పానకాలు స్వీకరించి తరించారు. ఈ వేడుకల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ,నందిమండలంభానుశ్రీలు ముఖ్యఅతిధులుగా పాల్గొని స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చక స్వాములు, వేద పండితులు స్వామి పట్టు వస్త్రాలకు ఘనస్వాగతం పలికారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, శ్రీరామ, జై రామా, జైజై రామా నినాదాలతో కళ్యాణ వేదిక మారుమోగిపొయింది. ఈ సందర్భంగా కోటంరెడ్డి సుజితమ్మ మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నేత్ర పర్వంగా నిర్వహించటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. దర్మాన్ని కాపాడేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొవాలని, శ్రీరామ చరిత్ర చెబుతుందని, దేశంలో రామతత్వం ప్రతి భారతీయునికి ఆదర్శమని కొనియాడారు. శ్రీరాముని జీవిత చరిత్ర ఆయనసూక్తులునేటి యువతకు తెలియజేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు భారీ అన్న ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు, నిర్వాహకులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఎల్ఓసి పత్రాలను అందజేసిన కావలి ఎమ్మెల్యే

కావలి, మార్చి 27 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రెండు ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. రూరల్ మండలం అన్నగారిపాలెం గ్రామానికి చెందిన చాపల రుక్మిణమ్మకు 1,74,809 రూపాయ లను ఎల్ఓసిని తుమ్మలపెంట గ్రామానికి చెందిన అప్పాడి శ్రీనుకు రూ.60వేలు ఎమ్మెల్యేచేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికి ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్య చికిత్సలకు దూరం కావాల్సిన పరిస్థితి, అప్పులు చేయాల్సిన పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. అవసరమైన వారికి వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు తమ సమస్యలను నా దృష్టికి తీసుకురావడతో వారి పరిస్థితిని పరిగణలోకి తీసుకొని సిఎం సహాయనిధికి సిపార్సు చేయడంతో ఆర్తికసాయం మంజూరు అయ్యిందన్నారు. వైద్య ఖర్యులకు అవసరమైన ముందస్తు సాయం లభించడంతో బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నెల్లూరు సర్కారీ బడులకు కార్పొరేట్ కళ

- బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణకు శ్రీకారం
- నెల్లూరులో 1.40 కోట్లతో బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన
- పేద పిల్లలకు విద్యే ఆస్తి మంత్రి నారాయణ
- మూడేళ్లలో నెల్లూరు సిటీ రూపురేఖలు మారుస్తా మంత్రి నారాయణ ధీమా

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం : 15 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్న మంత్రి నారాయణ. ఇచ్చినవే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నాం మంత్రి నారాయణ. నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చడమే లక్ష్యంగా మంత్రి నారాయణ సరికొత్త శకానికి శ్రీకారం చుట్టారు. స్టోన్ హౌస్ పేటలోని చారిత్రాత్మక బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణ కోసం తొలివిడతగా 1.40 కోట్ల సీఎస్ఆర్ నిధులతో శంకుస్థాపన చేసిన ఆయన, రెండో విడతలో మరో 7 కోట్లతో 24 అదనపు తరగతి గదులను నిర్మిస్తామని ప్రకటించారు. యువనేత లోకేష్ విజన్ ప్రకారం విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించాలని, సిటీలోని 15 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో నాలెడ్జ్ హబ్స్ గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల బలోపేతం, వీఆర్సీలో డైనింగ్ హాల్ ప్రారంభంతో పాటు, ఇచ్చిన హామీలతో, ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తూ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోయే మూడేళ్లలో నెల్లూరు ముఖచిత్రాన్ని మార్చేస్తానని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. 30న నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల పంపిణీకి, ఒకటో తేదీన విజయమూరులో పెన్షన్ల పంపిణీకి సీఎం చంద్రబాబు నాయుడు రానుండటంతో ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ ,జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు ,మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, 7 9 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి,స్థానిక నేతలు కొండ స్వామి, కిన్నెర సాగర్, కొండప్రవీణ్,పృథ్వి,బ్రహ్మగుప్త,స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్సీ తరహాలో రూరల్ పాఠశాలల ఆధునీకరణ

- ఏప్రిల్ 15నుంచి స్కూల్స్ రీ - మోడలింగ్ పనులు
- లోకేష్ విజన్.. నారాయణ యాక్షన్ - నెల్లూరు విద్యావ్యవస్థలో సరికొత్త విప్లవం

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై మంత్రి నారాయణ దృష్టి పెట్టారు. సిటీ తరహాలోనే రూరల్ విద్యావ్యవస్థలో సరికొత్త విప్లవం సృష్టించబోతున్నారు. యువనేత లోకేష్ విజన్‌కి అనుగుణంగా ముందుకు దూసుకుపోతున్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన మాట ప్రకారం పొదలకూరు రోడ్డులోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌ను క్షేత్ర స్థాయిలో మంత్రి నారాయణ పరిశీలించారు. విద్యాశాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. రూ.5కోట్ల భారీ వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. యువనేత లోకేష్ విజన్‌కు అనుగుణంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని స్కూళ్లను మూడేళ్లలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మారుస్తామన్నారు. ఏప్రిల్ 15 నుంచే ఈ ఆధునీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభమవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ మహత్కార్యానికి సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న ఏఎంఆర్ కనస్ట్రక్షన్ యాజమాన్యాన్ని అభినందించారు. త్వరలోనే పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ చేతలు మీదుగా నారాయణ విద్యా సంస్థల తరుపున సైకిళ్ల పంపిణీ చేపడతామని ప్రకటించారు. అనంతరం ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు పరిధిలోని గణేష్ ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల నాణ్యతను తనిఖీ చేసి పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో వేగం పెంచి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణంలో బిజీగా ఉన్నా తన నియోజకవర్గ అభివృద్ధిని మంత్రి నారాయణ సార్ పరుగులు పెట్టిస్తున్నార అని కోటంరెడ్డి గిరిధర్ కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రూరల్ లోని స్కూళ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, రూరల్ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న

మాజీ మంత్రి ప్రసన్న

బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త శ్రీరామనవమి పురస్కరించుకొని బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో శ్రీ వరదరాజులస్వామి వారి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో మాజీ మంత్రి పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొనిస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో తన స్వహస్తాలతో అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో స్థానికి నాయకులు వాసుపల్లి శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లెళ్ళ మురళ,ఎంపిటిసి నాటారు బాలకృష్ణ, వరద రాజులస్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ పిల్లెళ్ళ ప్రేమసాగర్, ముంగర శివకుమార్, కందికట్టు చిన్న రమణయ్య, రాగాల ప్రసాద్, కందికట్టు మల్లికార్జున, పుట్టా మల్లికార్జున ,కళ్యాణ ఉభయకర్తలు సింగిరి మధు,సింగిరి రాము గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో చెర్లో సతీష్‌రెడ్డి, షేక్ షాహుల్, కలువ బాల శంకర్‌రెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు,గుమ్మ రఘురామయ్య, గుమ్మ బాస్కర్, కోరిక చంద్రశేఖర్, మాల్యాద్రి పాల్గొన్నారు.

నెల్లూరు నగర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సతీమణి రమాదేవి

- డివిజన్‌లలో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న పొంగూరు రమాదేవి
- నగరమంతా రామనామస్మరణ.. రమాదేవి రాకతో సందడి
- సీతమ్మ ఆశీస్సుల కోసం భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న రమాదేవి

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం సీతారాములు ఆదర్శ దంపతులని రాష్ట్ర పురపాలకపట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పేర్కొన్నారు. సీతమ్మ తల్లి ఓర్పు మహిళలందరికి స్ఫూర్తిదాయకమన్నారు. అయోధ్య రామయ్య చల్లని చూపుతో రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలని ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలో పలు ఆలయాలను మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి శుక్రవారం దర్శించారు. ప్రజలకు, మహిళా లోకానికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. వెళ్లిన ప్రతి చోటా రమాదేవికి ఘన స్వాగతం పలికారు. సీతారాముల కళ్యాణాన్ని భక్తులతో కలిసి వీక్షించిన రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ధర్మానికి మారుపేరైన శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్రంలో మళ్లీ సువర్ణ యుగం రావాలని, ప్రజల క్షేమం కోసం పరితపించే మంత్రి నారాయణ సంకల్పాలకు దైవబలం తోడవ్వాలని ఆకాంక్షించారు. సీతమ్మ తల్లి ఓర్పు మన మహిళలందరికి స్ఫూర్తి అని, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నగరంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్కు ఎదురుగా, 13వ డివిజన్ లక్కీ బోర్డు సెంటర్, 45 వ డివిజన్ జేమ్స్ గార్డెన్, విజయమహల్ సెంటర్, 44వ డివిజన్ ట్రంక్ రోడ్డు, 8వ డివిజన్ స్టోన్ హౌస్ పేట ప్రాంతాల్లోని హనుమాన్ మందిరాలు, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో సీతారామ కళ్యాణ మహోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారని అభినందించారు. నెల్లూరు ప్రజలందరూ సిరిసంపదలతో తులతూగాలని, ఈ పండుగ అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని రమాదేవి మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రమాదేవితో పాటు జిల్లా మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు గుణుకుల విజయలక్ష్మీ, కాపు భవన్ కమిటీ సభ్యురాలు సూరిశెట్టి గాయత్రి, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మాజీ అధ్యక్షురాలు మెంటా కళ్యాణి, ఉస్మాన్ సాహెబ్ పేట, రామాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, డివిజన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శోభాయమానంగా సాయి నాధునికి గంధం సమర్పణ

కలువాయి మార్చి 27 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ షిర్డి సాయిబాబా వారికి శుక్రవారం గంధం సమ ర్పణ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వాహ కులు కొలపర్తి సురేష్, రజిని,కామిశెట్టి వెంకటే శ్వర్లు, జ్యోతి దంపతుల ఆద్వర్యంలో వారి ఇంటి వద్ద నుండి బాబా మందిరం వరకు విశేషంగా అలంకరించి సాయిబాబా పల్లకితో మేళ తాళాలతో గంధాన్ని తీసుకొని బాబా నామసర్మరణతో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ఉత్స వంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఉభయకర్త కొలపర్తి వెంకటేష్ గంధం ను స్వామి వారికి సమర్పించి పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అందజేశారు. ఆలయం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహిం చారు.అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.కొలపర్తి కుటుంబం వారి ఆద్వర్యంలో మద్యహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.స్వామి వారి గంధం స్వీకరించేందుకు భక్తులు దేవస్దానంకు చేరుకున్నారు.

ఓరామ... రఘరామ... జగమేలే జయరామ...

కదలిరావయ్య కళ్యాణ రామ

కలువాయి మార్చి 27 ప్రభాతవార్త : శ్రీరామ నవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలువాయిలోని శ్రీ వాల్మికి రామాలయం నందు వేడుకలను ఆయల నిర్వాహకులు గుజ్జల వెంకటేశ్వర్లు (వాల్మికి)సుబ్బరత్నమ్మ దంపతులు ఆలయ భక్త మండలి ఆద్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహి ంచారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి వా రికి పంచామృతాభిషేకం నూతన వస్త్రాదరణ ,అష్టో త్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అదేవిధంగా సాయింత్రం నిర్వహించిన స్వామి అమ్మ వారి కళ్యాణ మహోత్స వంలో మంగళవాయిద్యాలు ముత్యాల తలంబ్రాలు వేదమంత్రోచ్చరణ నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వాన్ని వేద పండితులు భక్తులు చూడ ముచ్చటగా నిర్వహించారు. ఓరామ రఘరామ జగమేలే జయరామ కదలిరావయ్య కళ్యాణ రామ అంటు భక్తి పారవశ్యంతో భక్తులు ఆద్మాత్మి వాతావరణంలో పాడిన భజన పాటలతో శోభాయమానం సంతరించుకుంది. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా డాక్టర్ బి వెంకటకి షోర్‌రెడ్డి,లావణ్య,డాక్టర్ పి రాజేష్, లిఖిత,జి వెంకట మహేష్,విజయలక్ష్మీ,అమర్తలూరు వెంకట ేశ్వర్లు, శైలజా,కొలపర్తి సురేష్,రజిని దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు. అదే విధంగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వ్యవస్దాపకులు నరసయ్యస్వామి,కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల ్కుమార్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

కోళ్లు పందెం స్దావరంపై పోలీసులు దాడులు

కోట,మార్చి 27 ప్రభాతవార్త : కోట మండల కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం కోళ్ల పందెల స్దావరంపై ఎస్.ఐ.పవన్‌కుమార్ మేరుపు దాడులు నిర్వహించారు. ఆమేరకు 10 మంది జూదరులను, 6బైకులను, మూడు,కోళ్లను, రూ1500 నగదను నిర్వాహకుల నుంచి పొలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ దాడుల నేపద్యంలో పోలీసులను చూసి జూదరులు అక్కడ నుంచి చెల్లాచెదురుగా పరుగులు తీశారు.

ముడిచమురు, గ్యాస్ నిక్షేపాల మీద ఆదిపత్యం కోసమే

అగ్రరాజ్యం అమెరికా యుద్దం



నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 27, ప్రభాతవార్త : అగ్రరాజ్యమైన అమెరికా చమురు, గ్యాస్ నిక్షేపాల మీద ఆదిపత్యం చెలాయించడం కోసమే ఇజ్రాయి ల్‌తో జతకట్టి ఇరాన్‌పై యుద్దం కొనసాగిస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయ ణరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ ఈ మూడు దేశాల మధ్య జరుగుతున్న యుద్దం ప్రపంచానికి భాగా అగ్గి రాజేసిందని, ఎక్కడ మూడో ప్రపంచ యుద్దం వస్తుందోనని, ఎక్కడ న్యూక్లియర్ వార్ వస్తుందో అనేటువంటి భయం ప్రపంచ వ్యాప్తంగా అందరిలోనూ ఏర్పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చమురు, గ్యాస్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్నప్పటికి ప్రధాని నరేంద్ర మోడీ ముందు చూపుతో వ్యవహారించి ఇరాన్‌తో చర్చలు జరిపి హార్మోజ్ జలసంది ద్వారా మన దేశ జల రవాణా యధావిధిగా కొనసాగేలా వ్యవహారించారని వివరించారు. ఇలా ఆయన ముందు చూపుతో తీసుకున్న నిర్ణయం కారణంగా మన దేశంలో చమురు, గ్యాస్ ధరలు అదుపులో ఉన్నాయని తెలియజేశారు. ముడి చమురు రేట్లు పెరిగాయి, ఇతర దేశాల్లో అయితే రేట్లు పెంచేశారు. నరేంద్ర మోడీ మాత్రం నిన్ననే ఒక నిర్ణయం కూడా తీసుకున్నారు. ముడి చమురు మీద ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి ప్రజల మీద భారం పడకుండా కాపాడుతున్నారని వెల్లడించారు. పెట్రోల్ , డీజిల్ మీద కూడా రేట్లు పెంచకుండా యధావిధిగా ఉండే విధంగా తీసుకున్న నిర్ణయం పట్ల మనందరం మోడీ నిర్ణయాన్ని అభినందించాల్సి అవసరం ఉందన్నారు. యుద్దం నేపద్యంలో ఈ కొరత భవిష్యత్తులో ఏ విధంగా కొనసాగుతుందో చెప్పలేమని ఇలాంటి సమయంలో ఈ దేశ పౌరులుగా మనందరం చమురు, గ్యాస్ నిక్షేపాలను పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ దేశ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తనకున్న ఆలోచనలతో ఇతర దేశాలతో కొనసాగిస్తున్న సత్సంబంధాల కారణంగా ఇరాన్ మన దేశంపై ఆంక్షలు విధించకుండా కాపాడుకుంటూ వస్తున్న ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. అందుకోసమే హార్మోజ్‌ల జలసంధి ద్వారా మన దేశ రవాణాకు ఎలాంటి భంగం వాటిల్లకుండా జల రవాణా జరుగుతోందని వెల్లడించారు. ఇవాలా ట్రంప్ మన దేశం మీద అనేక ఆంక్షలు విధించినప్పటికి మన దేశం ఎక్కడా తలవంచ లేదనిగుర్తు చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనవద్దని ట్రంప్ ఆంక్షలు విధించినప్పటికి, అలాంటివేమి లెక్కచేయకుండా భారత ప్రభుత్వం ముందుకెళ్తుందని ఇది ప్రధాని మోడీ గొప్పతనం అన్నారు. యుద్ద వాతావరణం ముగిసే వరకు గ్యాస్ ఆయిల్‌ను జాగ్రత్తగా వాడుకోవాలని అందరికి మనవి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శిఫారెడ్డి వంశీధర్‌రెడ్డి, గడ్డం విజయ కుమార్, ఎర్రబోలు రాజేష్, ముక్కు రాధాకృష్ణ గౌడ్, దాసరి ప్రసాద్, గుత్తా అశోక్ నాయుడు, మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐను బలోపేతం చేయటకే కమిటీలు- రమేష్‌రెడ్డి



ఉదయగిరి, మార్చి 27, ప్రభాతవార్త : జిల్లాలో ఆర్టీఐ సెల్‌ను బలోపేతం చేయడానికి ప్రతి మం డలంలో బూత్ స్థాయిలో ఆర్టీఐ కన్వీనర్లను నియ మించనున్నట్లు జిల్లా బీజేపీ ఆర్టీఐ సెల్ కన్వీనర్, ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయ కులు ముదుమాల రమేష్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్ర వారం మండలంలో పర్యటించి బీజేపీ నాయ కులతో సమీక్షించారు. ఆర్టీఐ చట్టం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంతో పాటు, ప్రజా సమస్యలను వెలికి తీసి వారికి న్యాయం చేయటమే లక్ష్యంగా ఈ నియామకాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో చేపడుతున్నామన్నారు. డిగ్రీ పూర్తి చేసి పార్టీ కోసం, ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలనే ఆసక్తి ఉన్నవారిని మండల, బూత్ స్థాయి ఆర్టీఐ కన్వీనర్లుగా నియమించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆసక్తి ఉన్న యువకులు ఈనెల 30వ తేదీ లోపు వారి దరఖాస్తులను ఆయా మండలాల బీజేపీ అధ్యక్షుల ద్వారా జిల్లా ఆర్టీఐ సెల్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల అతసత్వం సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు

మనుబోలు మార్చి 27 ప్రభాతవార్త : డ్రైనేజి కాలువలను స్దానిక ప్రజలే శుభ్రం చేసుకునే పరిస్దితులు మనుబోలు మండలంలో చోటు చేసుకున్నాయి. మండలకేంద్రమైన మనుబో లులో మేజర్ పంచాయితీ అయివున్న పంచా యితీ సమస్యలను అధికారులను విన్నవిం చుకున్న ప్రజా సమస్యలు వాళ్ళు పట్టించు కోకపోవడంతో డ్రైనేజి కాలువల వ్యర్దాలతో నిండి దుర్గంధం వెదజల్లడమే కాకుండా ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్నాయని తన వంతు బాద్యతగా నీటి తీరువ మెంబర్ పెనుబాక మహేష్ కాలువలను శుభ్రం చేసే బాధ్యతలను తీసుకున్నారు.దీనితో మండలంలో ప్రభుత్వం వుందా అన్న పంధాలో ప్రజలు చర్చించుకునే సంఘటనలు చోటు చేసుకున్నాయి. మురుగు కాలువలో నీటి పారుదల లేక దుకాణదారులు వ్యర్దాలను వీధి కాలువలో వేయడంతో కాలువాలు బ్లాక్ అవడంతో మహేష్ స్పందించి మనుబోలులోని మెయిన్ డ్రైనేజి కాలువను శుభ్రం చేశారు.డ్రైనేజి కాలువలో ఆటంకాలు తొలగించడంతో మురికి నీరు సాఫీగా వెళ్ళింది. ఇతర ప్రాంతాలలో అయిన అధికారులు స్పందించి డ్రైనేజి కాలువలను శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు. దుకాణదారులు కాలువలో చెత్తను పడవేయకుండా అవగాహన కల్పించడం మార్పు తీసుకొని రావాలని అలాగే కొనసాగితే కాలువలో చెత్త వేసే వారిపై చర్యలు తీసుకుంటే గాని ఈ సమస్యకు పరిష్కారం జరిగే పరిస్థితి లేదని స్దానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వింజమూరులో ఘనంగా శ్రీరామనవమి

– ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రసాద వితరణ

వింజమూరు, మార్చి 27, ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుని వింజమూరు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరిం చుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు భారీగా పానకం, వడపప్పు ప్రసాద వితరణ చేపట్టారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్ధం అసోసియేషన్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సేవా కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రముఖులు బొందల బలరామిరెడ్డి, సూరం భాస్కర్‌రెడ్డి, సూరం రామకృష్ణారెడ్డి, గూడ చంద్రశేఖర్‌రెడ్డి, పర్వతరెడ్డి కొండారెడ్డి, డి.చెంచయ్య, తిరుపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గని శ్రీనివాసులు నాయుడు, ఓం నారాయణ, జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు. భక్తిభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

వింజమూరు, మార్చి 27, ప్రభాతవార్త : వింజమూరు మండలంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్ర ద్దలతో జరుపుకున్నారు. సకల గుణాభిరాముడు ఆదర్శ పురుషోత్తముడు అయినా రాముని జన్మదినం శ్రీరామ నవమిగా ఆయా గ్రామాలలోని రామాలయాలను సర్వా ంగ సుందరంగా విద్యుత్ దీపాల కాంతిలో వెలిగే టట్లు ఏర్పాటు చేశారు. భక్తులు ఉదయాన్నే తలం టూ స్నానా లు చేసి ఆలయాలకు చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సుజాతనగర్ కాలనీలో గ్రామస్తులు సమి ష్టిగా సీతారాముల కళ్యాణోత్స వాన్ని కన్నుల పండుగగా జరిపించారు. భక్తులు ఆలయాలకు చేరి ప్రత్యేక పూజలు జరిపించుకొని తీర్ధ ప్రసాదములు స్వీకరించి స్వామివారికి కాయకర్పూరం చెల్లించి మొక్కులు తీర్చు కున్నారు. సాయంత్రం స్వామివారికి పానకం వడపప్పు నైవేద్యంగా నివేదించి ఆ నైవేద్యాన్ని భక్తు లందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని భక్తులు, గ్రామ పెద్దలు హాజ రయ్యారు.

పేద విద్యార్థుల పాలిట వరం శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ

వింజమూరు, మార్చి27, ప్రభాతవార్త : నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఎంతో మంది విద్యా ర్థుల జీవితాలను మారుస్తుంది. సరిగ్గా ఇదే లక్ష్యంతో వింజమూరులో ప్రారంభమైన శ్రీ సుబ్రహ్మణ్య నవోద య, సైనిక, ఎంసెట్ అకాడమీ నేడు పేద విద్యార్థుల పాలిట కల్పవల్లిగా మారింది. కేవలం రెండు ఏళ్ల క్రితమే అడుగులు వేసిన ఈ సంస్థ, అనతి కాలంలోనే అజేయమైన విజయాలను నమోదు చేస్తూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. నవోదయ, సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో ఈ అకాడమీ తిరుగులేని ఫలితాలను సాధించి, ప్రాంతీయంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఎంసెట్ శిక్షణలో విజయ వంతంగా నడుస్తున్న ఈ సంస్థ, ఈ ఏడాది నుండి కావలిలో కూడా నూతనంగా ఎంసెట్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిందన్నారు. సుబ్రహ్మణ్య బీఎస్‌ఆర్ నెక్స్ట్ జెన్ ఇంగ్లీష్ స్కూల్ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొంది, నాణ్యమైన విద్యా ప్రమాణాలను పాటిస్తోంది. అనుభవజ్ఞులైన అధ్యాపకులు కార్పొరేట్ స్థాయి అనుభవం ఉన్న ఫ్యాకల్టీచే ఎంసెట్, నవోదయ శిక్షణను అందిస్తూ విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధనను అందించబోతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరో నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి పిల్లల భవిష్యత్తు విషయంలో ఒక్క నిమిషం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోండి. మా అకాడమిలో చేర్పించడం ద్వారా మీ బిడ్డలకు ఉజ్వల భవిష్యత్తును అందించే బాధ్యత మాది అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం అకాడమీలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో గ్రామాల అభివృద్ధికి ఆమోదం

కొడవలూరు,విడవలూరు,మార్చి27 పభాతవార్త: కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజా రాణి తన ఎంపీ నిధుల నుండి రూ.10లక్షలు మంజూరు చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు.ఈ నిధులతో నార్తురాజుపాలెం, చౌకచర్ల, దంపూరు గ్రామాలలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు మంజూరైన ఉత్తర్వులను శుక్రవారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సంబంధిత గ్రామాల వైసీపీ నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎంపీ తనూజా రాణికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీరామనవమిని పురస్కరించుకుని భారీ అన్నదానం

నెల్లూరు,మార్చి27 ప్రభాతవార్త విద్య : నగరం లోని స్థానిక విజయమహాల్‌గేట్ సెంటర్ లో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్క రించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వ హిం చారు. ఈవేడుకల్లో ముఖ్యఅ తిథిగా జన ేసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు గావిం చారు. ఆయనకు వేద పండ ితులు ఆశీర్వ చనాలు అందించారు. స్వామి కళ్యాణం నేత్ర పర్వ ంగా సాగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కళ్యాణాన్ని తిలకించి తరించారు. అనంతరం భారీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు దేశచరిత్రలో శ్రీరాముని చరిత్ర కలిసి ఉందన్నారు. ప్రతి భారతీయునికి శ్రీరామ చరిత్ర మార్గదర్శకమని తెలిపారు. నేడ స్వామి వారి కళ్యాణంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. నాయకులు ప్రశాంత్‌గౌడ్, సుధామాదవ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి అవినీతికి అదుపు అడ్డు లేకుండా పోయింది

మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

వెంకటాచలం మార్చి 28 ప్రభాతవార్త : సోమిరెడ్డి అవినీతి అక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని గొలగమూడి రోడ్డు వద్ద ఉన్న పశువుల సంతను శుక్రవారం కాకాని గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమ తులు లేకుండా ఒక ప్రైవేటు స్థలములో ఇష్ట రాజ్యంగా పశువులు సొంత ఏర్పాటు చేసి నెల మావులు వసూలు చేయటం దారుణం అన్నారు. జాతీయ రహదారి పక్కన ఇంత అరాచకం జరుగు తున్న అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.పోలీసులు దగ్గరుండి సంతలో పశువులు ఎక్కించే వాహనాలు ట్రాఫిక్ క్లియర్ చేయటం దారుణం అన్నారు.సంతలో విక్రయించే ఆవులు గేదెలు స్థానిక అవస రాలకు కాకుండా కసాయి అంగళ్లకు తరలించటం ఏమిటన్నారు. అనుమతులు లేకుండా నిర్వ హిస్తున్న సంతపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఎం వెంకట శేషయ్య,మండల కన్వీనర్ భాస్కర్ నాయుడు,వెంకటేశ్వర్లు,మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

11వ డివిన్ అధ్యక్షుడు నాగేంద్రను పరామర్శించిన మంత్రి నారాయణ

– ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై విచారణ

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త–వైద్యం : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 11వ డివిజన్ అధ్యక్షుడు నాగేంద్రను మంత్రి నారాయణ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల నాగేంద్ర హార్ట్ స్ట్రోక్‌కు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ, ఆసుపత్రికి వెళ్లి నాగేంద్ర ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు. మంత్రి నారాయణతో పాటు నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కపిర రేవితి, తదితరులు పాల్గొని నాగేంద్రకు ధైర్యం చెప్పారు.

పిల్లల్లో గేమింగ్ వ్యసనాలను తగ్గించేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలు

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త–వైద్యం దేశంలో పిల్లలపై, ముఖ్యంగా 13 ఏళ్లలోపు వారిపై ఆన్‌లైన్ గేమింగ్ ప్రభావం గురించి ప్రభుత్వం ఏదైనా సర్వే చేపట్టిందా అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. పిల్లలలో గేమింగ్ వ్యసన సమస్యలను పరిష్కరించడానికి తీసు కున్న చర్యలు, గేమింగ్ వ్యసన విముక్తి కేంద్రాలను ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం పరిగణించిందా అని ఆరా తీశారు. గత ఐదేళ్లలో దేశంలో ఏర్పా టు చేసిన కేంద్రాల జాబితా, నిధుల వివరాలు కోరారు. పిల్లలలో ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల వివరాలు తెలియజే యా లన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా శిశు అభి వృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చా రు. కేంద్ర ప్రభుత్వ విధానాలు వినియోగదారులకు బహిరంగ, సురక్షితమైన, విశ్వసనీయమైన, జవాబు దారీగా ఉండే ఇంటర్నెట్ సేవలను అందించడమే లక్ష్యంగా ఉంటాయన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లలో వ్యసనం వంటి వివిధ సామాజికఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి, కేంద్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంట ర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్, 2021 (ఐటీ రూల్స్, 2021)ను నోట ిఫై చేసిందన్నారు. ఐటీరూల్స్, 2021, సోషల్ మీడియా మధ్యవర్తిత్వాలపై తగిన శ్రద్ధ వహించాల్సిన బా ధ్యతలను తెలియజేస్తాయని చెప్పారు. సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్‌లో ప్రసారం చేయకూడని సమాచా రానికి సంబంధించి మధ్యవర్తులు ప్రస్తుతం అమలులో ఉన్న ఏదైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఐటీ నియమాలు, 2021 కింద చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 1 అక్టోబర్, 2023 నుండి ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 చొప్పున GSTE ప్రవేశపెట్టిందని, ఆన్‌లైన్ మనీ గేమింగ్ సరఫరాదారు GSTయాక్ట్ 2017 లో పేర్కొన్న సరళీకృత రిజిస్ట్రేషన్ పథకం కింద ఒకే రిజిస్ట్రేషన్‌ను పొందాలన్నారు. ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ మనీ గేమింగ్ సరఫరాదారులను కూడా ఐజీఎస్టీ చట్టం కింద నియంత్రిస్తున్నారి చెప్పారు. అంతేకాకుండా, ఐటీ చట్టంలో దేశ సమగ్రత, రక్షణ, రాష్ట్ర భద్రత, విదేశీ స్నేహ సంబంధాలు, శాంతి భద్రతల ప్రయోజనాల దృష్ట్యా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాలు, 2009లో నిర్దేశించిన ప్రక్రియను అనుసరించి తగిన ఉత్తర్వులు జారీ చేసే నిబంధనలు ఉన్నాయన్నారు. దాంతోపాటు ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ 202225 సంవత్సరాల మధ్య (ఫిబ్రవరి, 2025 వరకు) ఆన్‌లైన్ బెట్టింగ్/జూదం/గేమింగ్ వెబ్‌సైట్‌లకు (మొబైల్ అప్లికేషన్‌లతో సహా) సంబంధించి బ్లాక్ చేసేందుకు 1410 ఆదేశాలను జారీ చేసిందన్నారు. ఆన్ లైన్ గేమింగ్‌తో సహా పందెం, జూదానికి సంబంధించిన విషయాలపై చట్టాలు చేసే అధికారం రాష్ట్ర శాసనసభలకు ఉందన్నారు. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ (MIB) ఆన్‌లైన్ గేమ్‌లు, ఫాంటసీ స్పోర్ట్స్ మొదలైన వాటి ప్రకటనలపై అన్ని ప్రైవేట్ శాటిలైట్ టెలివిజన్ ఛానెళ్లకు కేంద్ర మార్గదర్శకాలను తప్ప నిసరిగా పాటించాలని ప్రసారకర్తలందరికీ సూచించిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం, ఏ గేమింగ్ ప్రకటనలోనూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు న్న వ్యక్తి ఆన్‌లైన్ గేమింగ్ ఆడుతున్నట్లు చిత్రీ కరించకూడదనీ పేర్కొన్నారు. గేమ్‌లో ఆర్థికపరమైన నష్టభయం ఉందని ఇది వ్యసనానికి దారితీయవచ్చని సూచిస్తూ, ASCI కోడ్‌కు అనుగుణంగా ముద్రిత/స్టాటిక్ మీడియాలోనూ అలాగే ఆడియో/వీడియో రూపాల్లోనూ డిస్క్లెయిమర్ తప్పనిసరిగా ఉండాలి. అంతేకాకుండా ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే ప్రతికూల తలను అధిగమించడంపై విద్యామంత్రిత్వశాఖ 2021 సెప్టెంబర్ 27న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకో సం ఒక సలహా పత్రాన్ని జారీ చేసింది. తదనంతరం, పిల్లల సురక్షిత ఆన్‌లైన్ గేమింగ్‌పై విద్యా మంత్రిత్వ శాఖ 2021 డిసెంబర్ 10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మరో సలహా పత్రాన్ని జారీ చేసింది. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం తీవ్రమైన గేమింగ్ వ్యసనానికి దారితీస్తుందని, దీనిని గేమింగ్ డిజార్డర్‌గా పరిగణిస్తున్నారని ఆ సలహా పత్రం సూచించింది. అన్ని రకాల సైబర్ నేరాలను ప్రజలు నివేదించేందుకు వీలుగా ఎంహెచ్ఏ జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (https://cyber crime.gov.in)ను కూడా ప్రా రంభించింది. ఈ పోర్టల్‌లో పేర్కొన్న సైబర్ నేర సంఘటనలు, చట్ట నిబంధనల ప్రకారం తదుపరి చర్యల కోసం సం బంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత చట్టఅమలు సంస్థకు పంపబడతాయనీ, ఆర్థిక మోసాలకు సంబం ధించి న ఫిర్యాదులను నమోదు చేయడానికి ఈ పోర్టల్‌లో ప్రత్యేక యంత్రాంగాలు ఉన్నాయన్నారు. ఆన లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం పొందడానికి 1930 అనే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు.

పన్నులు చెల్లించకపోతే దుకాణాలు సీజ్ చేస్తాం



గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త : పన్నులు చెల్లించకపోతే దుకాణాలును సీజ్ చేస్తామని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్నుల వసూళ్ళలో భాగంగా శ్రీ ధర్మరాజ స్వామి షాపింగ్ కాంప్లెక్స్, ద్రౌపది కాంప్లెక్స్ దేవస్థాన కార్యనిర్వ హణా అధికారి వారి కార్యాలయానికిసంబంధించి ఆస్తి పన్ను 22,85,274 (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయలు) బకాయిలు ఉన్నందున గతంలో పలుమార్లు షాపు వ్యాపారస్తులకు కార్యనిర్వహణాధికారి వారికి అనేక మార్లు నోటీసుల ద్వారా తెలియజేసామన్నారు. అయినా వారు ఆస్తి పన్ను చెలించనటువంటి కారణముగా గురువారం కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయంలో వారికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లకు శనివారం ఉ. 11.00 గంటలకు సీజ్ చేయబడునని నోటీసు ద్వారా తెలియజేసామన్నారు. గూడూరు మునిసిపల్ కమిషనరు వారి సిబ్బందితో స్వయంగా శుక్రవారం సాయంత్రంలోగా వారు చెల్లించవలసిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని యెడల అన్నీ షాపులకు శనివారం ఉ. 11.00 గంటలకు పోలీసు వారి బందోబస్తుతో తాళాలు వేయబడునని హ్యాండ్ మైక్ ద్వారా అన్నీ షాపులకు అనోన్స్‌మెంటు చేసామన్నారు. ఈయన వెంట పురపాలక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాముడి అడుగుల్లో అడుగేద్దాం ముత్యాలమ్మ

ఆలయ కమిటి చైర్మెన్ చిల్లకూరు దశరాధరామిరెడ్డి

కోట,మార్చి 27 ప్రభాతవార్త :సత్యనిష్ట, సహనం నీతి నిజాయతీ..బాధ్యత..ఇలాంటి ఉత్తమ గుణా లు రూపుదాల్చిన ఆదర్శమూర్తి శ్రీ రామచం ద్రుదుని నేటి తరం ప్రజలు ఆదర్శంగా తీసుకో వాలని ముత్యాలమ్మ ఆలయ కమిటి చైర్మెన్, చిల్లకూరు ధశరాధరామిరెడ్డి అన్నారు. శ్రీ రామ నవమి వేడుకల్లో భాగంగా శుక్రవారం కోట మండలం గోవిందపల్లిపాళెం ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీతాన్వేషణలో అనేక అవస్దలు ఎదుర్కొని రాముడు విజయం సాధించిన స్పూర్తిని మననం చేసుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా..అనుకున్న లక్ష్యం సాధించే వరకు ఏంతో సహనంతో సుదీర్ఘ ప్రయాణం చేయాల్సిందేనని అన్నారు. రాముడి అంకిత భావాన్ని యువత పుణిక ిపుచ్చుకోవాలన్నారు.సహనంతో ఆత్మ విశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు వెంబేటి చెంగల్‌రావు, యువత అధ్యక్షులు చల్లా సురేష్, గ్రామ పెద్ద కాపు మస్తానయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర పరువును తీస్తున్న కూటమి నేతలు

– రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి



నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త–వైద్యం : సభ్య సమాజం తల దించుకునేలా మహిళల మనోభావాలను దెబ్బతినేలాగా ప్రవర్తిస్తున్న కూటమి నాయకులు పవిత్రమైన ఆలయ చైర్మన్ పదవుల్లో ఉంటూ నీచపు పనులా.. అని రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకుల అశ్లీల వీడియోల రోజుకొకటి చూపి ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. చిల్లకూరు మండలానికి చెందిన టీడీపీ నాయకులు ఒక మహిళతో గెస్ట్ హౌస్‌లో అశ్లీల గానా బజానాలో పవిత్ర ఆలయ చైర్మన్ పదవిలో ఉంటూ ఇలాంటి సిగ్గుమాలిన పనులు పాల్పడడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులే నీచపు పనులతో అసెంబ్లీ సాక్షిగా బహిర్గత ్మైన చర్యలు లేవు. బీఆర్ నాయుడు, ఆరవ శ్రీధర్, ఆదిమూలం, నజీర్, కూనరవి, కిరణ్ రాయల్ లాంటి కూటమి నాయకులపై చర్యలు చేపట్టకపోవడం దౌర్భాగ్యం అన్నారు. సనాతన ముసుగులో నటించడం కాదు. దేవుడి పేరు చెప్పి భ్రష్టు రాజకీయాలు చేయడం కాదు, భక్తుల మనోభావాలను గౌరవిం చలేని పాలన ఎందుకు..? ఇటీవల కాలంలో అధికార టీడీపీ నాయకుల అశ్లీల వీడియోల తరచూ బయటకు వస్తున్నా, పార్టీ నాయకత్వం వరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఆడ పిల్ల వైపు చూడాలంటేనే భయపడేలా కఠిన చట్టాలు తెస్తామన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు ఏమయ్యాయి. ఈ ప్రభుత్వాన్ని చూసి ప్రజలు సిగ్గుపడుతున్నారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ డైరక్టర్

చేజర్ల మార్చి 27 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాష్ట్ర వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ డైరక్టర్ బత్తల కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు శుక్రవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల హామిలో ఒకటైన మైనింగ్ క్వారీలు వడ్డెర సామాజికి వర్గానికి 15 శాతం క్వారీలను 25 వ తేది జరిగిన మంత్రి మండలి సమావేశంలో జీవో జారి చేసినందుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్‌బాబు గురువారం జరిగిన మంత్రి సమావేశంలో గతంలో వడ్డెర సామాజిక వర్గానికి ఇచ్చిన హామిని నెరవేర్చాలని మంత్రి మండలి వడ్డెర్లకు 15 శాతం క్వారీలకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారని దీంతో మంత్రి మండలి ఆయన ఆదేశాలను పాటిస్తు వడ్డెర సామాజిక వర్గానికి 15 శాతం రిజర్వేషన్ కల్పించారని పేర్కున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం వల్ల వడ్డెర కులస్తులు అందరు ఆర్దికంగా అభివృద్ది చెందే అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర అభివృద్ది సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ ఈశ్వరరావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

శ్రీ రామ నవమి సందర్భంగా ఆలయాలు ప్రారంభం

గూడూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త : గూడూరు మండలం కందలి గ్రామంలో నూతనంగా శ్రీరామ మందిరం, పోలేరమ్మ అమ్మవారి ఆలయం నిర్మించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,టిడిపి నాయకులు తానంకి నానాజీ హాజరై ఆలయాలను ప్రారంభించి సీతారాముల పోలేరమ్మ అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రచారానికి వచ్చినప్పుడు స్థానిక ప్రజలు రామాలయం పోలేరమ్మ దేవాలయం నిర్మించాలని కోరారని తెలిపారు. గెలిచిన వెంటనే స్థానిక నాయకులు ప్రసాద్ నాయుడుని సంప్రదించగా ఆయన వారి తాళ్లూరు రమణయ్య నాయుడు, సిద్ధమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున 70 లక్షల రూపాయలతో ఆలయాలను నిర్మించారని తెలిపారు. ఇంటి స్థలాలు కావాలని తెలియజేసారని అర్హులైన వారందరికీ తప్పక ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరాజు పులిమి శ్రీనివాసులు, రాఘవరెడ్డి, ప్రసాద్ నాయుడు, భాస్కర్ నాయుడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

పొదలకూరు, మార్చి 27, ప్రభాతవార్త : పొదలకూరు పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయాన్నే కాకడ హారతి, పతాకా విష్కరణ, పంచా మృత అభిషేకాలు జరిపారు. అనంతరం నిర్వహి ంచిన పతాక గ్రామోత్సవం వైభవంగా జరిగింది. సాయిబాబా మందిరం నుంచి మంగళవాయిద్యాల మధ్య బయలుదేరిన గ్రామోత్సవం, సంగం రోడ్డు కూడలి వరకు చేరుకొని, తిరిగి అక్కడ నుంచి సాయిమందిరానికి చేరుకుంది. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. పట్టణానికి చెందిన దేవినేని నాగేశ్వరరావు నందకుమారి దంపతులు, నర్రా మోహన్ నాయుడు మేఘన దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వేడుకల్లో భాగంగా పొదలకూరుకు చెందిన అన్నం జ్యోతి సుబ్బారావు ఆలపించిన భక్తి గీతాలు అందరినీ అలరించాయి. సాయంత్రం అలాగే విష్ణు సహస్రనామ స్తోత్రాలు, గంధోత్సవం నిర్వహించారు. సాయి మందిర ప్రధానార్చకులు శ్రీనివాసరావు స్వామి, అర్చకులు రూప్ నారాయణ స్వామిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. షిరిడి సాయి సేవా సమితి సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రాజగోపాల్, నాగిశెట్టి దామోదరరావు, ఉప కార్యదర్శి తరుగు ప్రభాకర్, కోశాధికారి పంగులూరు సుబ్బానాయుడు, సభ్యులు లక్కాకుల ఆనందరావు, కె కోటేశ్వరరావు, కదిరి పెంచల ప్రసాద్, తుమ్మల శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దిగజారిపోయిన దాన్యం ధరలు

– అధికారులు, మిల్లర్ల లోపాయికారి ఒప్పందంతోనే ధాన్యం ధరలు పతనం – బిజెపి నేత మిడతల రమేష్



పొదలకూరు, మార్చి 27, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో ధాన్యం ధరల పతనంపై రైతులు వద్దకు మిడతల రమేష్ వెళ్లి కారణాలు తెలుసుకున్నారు. పొదలకూరు మండలం నెల్లూరు రూరల్ మండలం గ్రామాలలో రైతులతో ముఖాముఖి మాట్లాడి రైతుల ఆవేదన తెలుసుకున్నారు. ఏ ప్రభుత్వం ఏ అధికారులు రైతులను ఆదుకునేది లేదని రైతులు చెబుతున్నారు. గ్రామాలలో రైతులుగా పుట్టిన పాపానికి గిట్టుబాటు ధర లేకపోయినా వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించాల్సిన పరిస్థితి మాదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, అధికారుల సమావేశాలు పైపైకి మాత్రమేనని క్రింది స్థాయిలో రైతులను దోపిడీ చేస్తే అడ్డుకునే అధికారి కనిపించడం లేదని రైతుల తమ గోడును వెళ్ళబుచ్చారు. పొదలకూరులో రైతు ఆవేదన పై బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ అధికారులు మిల్లర్లు మధ్య ఏదో తెలియని రహస్య ఒప్పందం ఉందని ఆరోపణ చేశారు. పొదలకూరు మండలంలో అన్ని రకాల ధాన్యం ధరలు దిగజారిపోయి ఉన్నాయని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం ధరల పతనంను రైతుల ఆవేదనను ప్రభుత్వ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని రమేష్ తెలిపారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం - భక్తి పారవశ్యంలో వరిగొండ గ్రామం

తోటపల్లి గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త: మండలంలోని వరిగొండ గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణం అపూర్వమైన వైభవంతో, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గండవరపు శ్యామలమ్మ ఆధ్వర్యంలో, దాతల సహాయ సహకారాలతో ఈ వేడుకలు కనుల పండుగగా నిలిచాయి. శనివారం ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీరామ, సీతాదేవుల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై భక్తి భావంతో కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు పానకం, వడపప్పు వంటి ప్రసాదాలను అందించారు. కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి, వచ్చిన భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం అంతా హర్షోల్లాసాలతో నిండి పోయి, భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. పూజారులు ఈ సందర్భంగా శ్రీరాముని చరిత్రను భక్తులకు వివరిస్తూ, ధర్మ పరిరక్షణ కోసం అవతరించిన శ్రీరాముడి ఆదర్శ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, నీతి నిబద్ధతలకు ప్రతీకగా నిలిచిన శ్రీరాముని ఆచరణలు సమాజానికి ఆదర్శమని వివరించారు. ఈ కార్యక్రమంలో సూర్యతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి భావంతో నిండిన ఆధ్యాత్మిక పర్వంగా నిలిచింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



తోటపల్లి గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త: మండలంలో శుక్రవారం జరిగిన చింతా కుమారుడి వివాహ వేడుక శుభవేళలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులు చింతా నవీన్, భవ్యశ్రీ దంపతులను ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నీటి సంఘ అధ్యక్షులు చింతా సీతారామయ్య కుమారుడి వివాహం సంద ర్భంగా వేడుకకు ప్రత్యేక శోభ చేకూరింది. ముందుగా వివాహ వేడుకలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, వేదమంత్రాల నడుమ వధూవరులు ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో సన్నిహితంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. అలాగే వధూవరుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి కుటుంబ పరిస్థితులు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, నాయకులు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు నరుకూరులోని రామ మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షులు కొనణతం రఘుబాబు, మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, శ్రీ కుమార్ రెడ్డి, మత్స్యకార నాయకులు పామంజి రామకృష్ణ, చింతా సుమన్, చింతా చిరంజీవి తదితరులు పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.

తమిళనాడు బోట్ల వివాదంపై సోమిరెడ్డి పెట్రోలింగ్‌కు హామీ

తోటపల్లి గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త: ఇటీవల తమిళనాడు బోట్ల సంచారం అంశం నెల్లూరు తీరప్రాంతంలో చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో, మత్స్యకారుల సమస్యలపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా, స్థానిక మత్స్యకార పెద్దలతో కలిసి పరిస్థితులపై వివరాలు సేకరించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన బోట్లు మన ప్రాంత జలాల్లోకి వచ్చి చేపల వేట జరపడం వల్ల తమ ఉపాధిపై ప్రభావం పడుతోందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన శాసనసభ్యులు సోమిరెడ్డి, మత్స్యకారుల మనోభావాలను గౌరవిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి, ఇతర రాష్ట్రాల పడవలు మన తీరప్రాంతంలోకి రాకుండా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పెద్ద పడవలతో సముద్రంలో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి గస్తీని మరింత కట్టుదిట్టం చేసే దిశగా చర్చిస్తానని వెల్లడించారు. మత్స్యకారుల జీవనోపాధిని కాపాడే విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంతో మత్స్యకారుల్లో కొంత నమ్మకం నెలకొన్నప్పటికీ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తిన్నెలపూడిలో శ్రీరామనవమి వేడుకలు

కోట, మార్చి 27 ప్రభాతవార్త : కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద విద్యుద్దీపాలు, పుష్పాలంకరణతో శోభాయమానంగా కనిపించాయి. ఉదయం నుంచి భక్తుల రామనామ స్మరణతో మార్మోగింది. వేడుకల్లో భాగంగా జిల్లా టిడిపి మహిళా నాయకురాలు గండవరం సుష్మారెడ్డి అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా మూడురోజులు పాటు కావమ్మ భజన కథకు రూ.5 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాలకు ఉభయదాతగా వ్యవహరించారు. సుష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరి స్తున్న ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ.. డీలర్ల సమస్యలు పరిష్కరించండి

– కోట మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కోట, మార్చి 27 ప్రభాతవార్త : జిల్లాల పునర్విభజన అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం చేసిన మార్పులు కారణంగా నెల్లూరు జిల్లాలోని కోట మండల రేషన్ డీలర్లకు, లబ్ధిదారులకు శాపంగా మారాయని కోట మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గండవరం మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో కోట మండలానికి సంబంధించిన రేషన్ ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న వాకాడులో ఉండేదని తెలిపారు. వాకాడుకు వెళ్లడం కోట మండలంలోని 33 రేషన్ షాపుల డీలర్లకు ఎంతో సౌకర్యంగా ఉండేదని తెలిపారు. రవాణా ఖర్చు కూడా తక్కువని పేర్కొన్నారు. జిల్లా మార్పుతో కోట మండలం నెల్లూరు జిల్లాలో కలవడంతో చిల్లకూరు ఎంఎల్ఎస్ పాయింట్ రేషన్ తెచ్చుకోవాలని చెప్పడంతో సమస్యలు మొదలయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం సరుకులకు సంబంధించి డిడి తీసిన అనంతరం ప్రతి డీలరు బయోమెట్రిక్ వేయడానికి చిల్లకూరులోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లాల్సి వస్తుందని, ఇది డీలర్లకు అదనపు భారంగా మారిందన్నారు. చిల్లకూరు నుంచి కోటకు బియ్యం సరఫరా చేసే వాహనాల రాకపోకలకు రవాణా ఖర్చు పెరగడంతో పాటు సమయం వృధా అవుతుందన్నారు. ఈ దూరం వలన బియ్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దీంతో సామాన్య ప్రజలకు సకాలంలో బియ్యం ఇవ్వలేక పోతున్నామని చెప్పారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు కూడా చెప్పామన్నారు. కోట మండ లానికి రేషన్ సరఫరాను తిరిగి వాకాడు ఎంఎల్ఎస్ పాయింట్‌కు అనుసంధానం చేయాలని కోరారు.

కొత్త మెనూ.. ఇష్టంగా తిను

కోట, మార్చి 27 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా చిన్నారులకు రుచితో పాటు పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం అందించేలా తాజాగా మెనూలో మార్పులు చేశారు. చిన్న వయస్సు నుంచి పిల్లల్లో ఉన్న పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్య ంగా అడుగులు వేస్తోంది. జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల పరి ధిలో గర్భిణులు, బాలింతలతో పాటు ఆరు నెలల చిన్నారుల నుంచి ఆరేళ్ల వయస్సు న్న పిల్లల వివరాలను కేంద్రాల్లో నమోదు చేశారు. అందులో బాలికలు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తుండగా, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేకంగా వంట చేసి మెనూ అమలు చేస్తున్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు బాలామృతం కింద కాల్చిన గోధుమలు, చిక్కీ, వేరుశనగ నూనెతో కూడిన పిండి నెలకు 2.50 కిలో చొప్పున ఇంటికి ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. చిన్నారులకు వారంలో ఒకరోజు పులిహోరా పెడుతున్నారు. దాని స్థానంలో రెండుమార్పులు చేశారు. తాజాగా మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు వారంలో రెండుసార్లు ఎగ్ ఫ్రైడ్ రైస్‌ను మధ్యాహ్నం మెనూలో చేర్చారు. మిగతా నాలుగురోజులు అన్నం పెడతారు. మంగళ, శనివారాల్లో స్నాక్స్ కింద ఉడికించిన శనగలు, ఇంకా నాలుగురోజులు పాటు కోడిగుడ్డు అందించనున్నారు. రోజుకు 100 మిల్లీలీటర్ల చొప్పున పాలు యధావిధిగా ఇస్తారు.

తీరప్రాంతాల్లో శ్రీరామనవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే

బిట్రగుంట మార్చి 27 ప్రభాతవార్త : బోగోలు మండలం కొత్త బంగారుపాళెం, అలిచర్ల బంగారు పాళెం, పాత బంగారుపాళెంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ మహోత్సవా తిలకించారు. అనంతరం మత్స్యకారులతో సమావేశమైవారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ధర్మానికి, ఇచ్చిన మాటకు కట్టుబడిన దేవుడు శ్రీరాముడని, ఆ దేవుడి గుణగణాలన్నీ మత్స్యకా రులు అలవర్చుకున్నారని ప్రశంసించారు. ప్రతి మత్స్యకార గ్రామాల్లో రామాలయం నిర్మించుకోవడం శ్రీరాముడి పైన గౌరవం భక్తి భావాలు చూపడమేనన్నారు. అన్నదమ్ముల్లో ఎలాంటి ఐక్యతని శ్రీరాముడు కూడా ఆచరించాడు మత్స్యకారులు కూడా ఐకమత్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని తనకి ఇష్టమైన దేవుడు శ్రీరాముని ఈ సందర్భంగా కోరుకున్నట్లు వారికి తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాలకు తగిన ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు. ఈ సందర్భంగా గ్రామాలకు చేసిన ఎమ్మెల్యేకు వారు ఘన స్వాగతం పలికారు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలు, గ్రామ కాపులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేను ఆటలోకి దిగితే దిమ్మ తిరగాల్సిందే: కావలి ఎమ్మెల్యే



బిట్రగుంట మార్చి 27 ప్రభాతవార్త : బోగోలు మండలం తీర ప్రాంతాల్లో శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కావలి ఎమ్మెల్యేశుక్రవారం దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మత్స్యకార గ్రామాల్లో వాలీబాల్ ఆటాడి మత్స్యకారులను ఉత్సాహపరిచారు. తాను గాని బాలు కొడితే దిమ్మతిరగాల్సిందేనని ఉత్సాహంగా వారితో వాలీబాల్ ఆడడంతో మత్స్య కారులు సైతం ఆనందం వ్యక్తం చేశారు. ఈ గ్రామాలకు వెళుతూ దారిలో రైతులు కోసిన ధాన్యం ఆరబోయటాన్ని చూసి వారితో ముట్టడించారు. తేమ శాతం సక్రమంగా ఉంటే భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఇది ప్రజా ప్రభుత్వం అని వారితో పేర్కొన్నారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలు భక్తుల సందడి

విడవలూరు, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పూజా కార్యక్రమాల్లో భాగంగా అర్చకులు స్వామివారికి పాలాభిషేకం, అర్చన, పూలంగి సేవ, హోమము నిర్వహించారు. అనం తరం స్వామివారిని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగిస్తూ "సాయిరాం" నినాదాలతో భక్తులు భక్తిరసంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా భక్త భజన మండలి వారు భక్తి గీతాలను ఆలపించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని పూండ్ల దయాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆయన సతీమణి వేదవతి , పాకాల నిషిత, పాకాల ప్రతాపరెడ్డి, పూండ్ల ప్రసూన, పూండ్ల సునీల్ కుమార్ రెడ్డి, ఉష, వేణు ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

ధాత్రి గ్రీన్ హోమ్స్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



కోవూరు, మార్చి 27పభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని ధాత్రి గ్రీన్ హోమ్స్‌లో కొలువై ఉన్న సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండరామ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించి వివిధ పరిమళ పుష్పాలతో స్వర్ణ ఆభరణాలతో సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దారపనేని శ్రీనివాసులు నాయుడు-శైలజ దంపతులు, నాదెండ్ల వెంకట నాగేశ్వరరావు-కోటేశ్వరమ్మ దంపతులు, దారపనేని హరికృష్ణ, విజయకుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూలీలతో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ పేకాట - సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

బిట్రగుంట మార్చి 27 ప్రభాతవార్త : బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం మహిళ కూలీలతో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ పేకాట ఆడుతున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు కూలీలతో పని చేయించి మస్టర్లు వేయించాల్సిన ప్రభుత్వ ఉద్యోగిని కూలీలతో కలసి పేకాట ఆడుతూ సమయాన్ని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తక్షణమే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ను ఉద్యోగం నుండి తొలగించాలని, మండలంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వనమాల శేషయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

కొడవలూరు, మార్చి 27 ప్రభాతవార్త : శ్రీరామనవమి సందర్భంగా కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో వనమాల శేషయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలోని రామాలయంలో విశేష పూజా కార్యక్రమాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు భారీగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేసి సేవా కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు దొరడ్ల సత్యనారాయణ, లలితమ్మ మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా ప్రతి సంవత్సరం రామనవమి పర్వదినాన్ని పురస్క రించుకుని పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దొరడ్ల శశిధర్, వెంకట సుప్రజ, ఉదయ్ కిరణ్, కాంచన లక్ష్మి, సిద్ధ లక్ష్మీ తనూజ, రామకృష్ణ లు వ్యవహ రించారు.

అరకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన..మాజీ మంత్రి ప్రసన్న

విడవలూరు, మార్చి 27 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ నిధులు మంజూరు చేసిన అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. గుమ్మా తనూజా రాణి కి మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోవూరు నియోజకవర్గంలో ప్రజా అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎంపీ తమ ఎంపీ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిధులతో ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేసే పలు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మంజూరైన పనులు ఇలా ఉన్నాయి. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలువిడవలూరు మండలం చౌకచర్ల గ్రామ ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.3 లక్షలువిడవలూరు మండలం దంపూరు గ్రామ ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.2 లక్షలుఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌకర్యాలు కలగనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అభివృద్ధి అడ్డుకోవడం.. బురద చల్లడం ప్రతిపక్ష వైసీపీకి అలవాటే..



కోవూరు, మార్చి 27పభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో గత 23 నెలలుగా ఊహించని విధంగా అభి. వృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే దానిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష వైసీపీ బురద చల్లడం అలవాటుగా మారి ందని పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండ పంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక నేతాజీనగర్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయం ముందు భాగంలో 14 మంది ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని, వారందరికీ గతం లోనే ఇళ్ల పట్టాలు కూడా ఇవ్వడం, ఇళ్లు కూడా కొంతమేర కట్టుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ట్రాన్స్‌కో కార్యాలయ ప్రాంగణంలో 3 కోట్లతో డివిజన్ కార్యాలయం మంజూరైందని, దీని కోసం ఎమ్మెల్యే పెద్దఎత్తున కృషి చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆ 14 మందితో మాట్లాడి మూడు నెలలు గడువు ఇస్తున్నామని, స్వచ్ఛందంగా తొలగించుకోవాలని చెప్పడంతో వారు ఒప్పుకున్నారన్నారు. అందరూ ఎవరికి వారు వారి గృహాలను స్వచ్ఛందంగా తొలగించుకున్న నేపథ్యంలో ఒక ఇల్లు మాత్రం ఆపివేశారన్నారు. అయితే స్థానిక వైసీపీ నాయకులు ఇల్లు తొలగింపులో రాద్ధాంతం చేస్తున్నారని, ఆ ఇంటి గల వారిని ప్రలోభాలకు గురి చేసి వారిచేత ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేవలం జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్చుకోలేక వైసీపీ నాయకులు నానా హంగామా చేయడం ఎంతవరకు సబబన్నారు. ఇటువంటి ప్రలో భాలకు లోనైతే రానున్న రోజుల్లో వారే ఇబ్బందులు పడతారన్నారు. ప్రస్తుతం విమర్శించిన నాయకుల భాగోతం కోవూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. ఇటువంటి ఘటనలు మరలా పున రావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలే వారికి మరలా బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నాయకులు అనేక స్థలాలను అక్రమంగా కబ్జా చేసి విక్రయించడం కూడా జరిగిందన్నారు. ఇది కూడా తొందరలోనే వెలుగులోకి వస్తుందని, అప్పుడు ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై బురదచల్లడం మానుకోవాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు సాయిజయంత్‌రెడ సాయిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, తాటిపర్తి విజయారెడ్డి, అత్తిపల్లి సశివప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వనమ్మ, సుగుణమ్మ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మదన్‌రెడ్డి, బాల రవి, రమేష్‌యాదవ్, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, మైనార్టీ నేతలు జమీల్, జహంగీర్, ఫిరోజ్, మసూద్, సాధిక్, మురళీకృష్ణ యాదవ్, పడుగుపాడు గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కళ్యాణ కార్యక్రమానికి గాదిరాజు కుటుంబ సభ్యుల కానుకలు

కోవూరు, మార్చి 27పభాతవార్త : కోవూరులోని శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు కోవూరుకు చెందిన గాదిరాజు భాస్కర్‌రావు, రాజా కుటుంబ సభ్యులు పెద్దఎత్తున రవిక, పసుపు, కుంకుమ పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం



పడుగుపాడు(కోవూరు,) మార్చి 27పభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమం విశిష్టతను రుత్వికులు కడు కమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులకు వివరించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, శ్రీరామ నామ స్మరణల మధ్య కళ్యాణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా సుంకర రామకృష్ణారెడ్డి, లక్ష్మి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోన బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం 2వ తేదికి వాయిదా - ఈ పర్యాయం కోనలోనే సమీక్ష



పెంచలకోన(రాపూరు), మార్చి 27 ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రథమ సమీక్షా సమావేశం తేది, వేదికలలో స్వల్ప మార్పు జరిగినట్లు దేవస్థానం ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. మొదటగా ఈ సమావేశం నెల్లూరులోని ఆర్‌డిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించాలని అనుకు న్నప్పటికి కొన్ని కారణాలతో ఈ సమావేశాన్ని ఏప్రిల్ నెల 2వ తేది గురువారం పెంచలకోనలోని ఏపి టూరిజం హాల్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమీక్షలో బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు శ్రీవారి కైంకర్యాలకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డీఓ ఆధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు ఈ సమావేశం స్థల మార్పు, తేది మార్పును గమనించాలని ఆయన కోరారు.

వైభవంగా కోదండరాముని ధ్వజారోహణం

బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డి పాళెంలోని కోదండరామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది.ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు అర్చకులు ధ్వజపఠం ఎగురవేశారు.శ్రీరామ నవమి పర్వదినం దానికి తోడు సీతాసమేతుడైన కోదండరామస్వామి వారిబ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమం కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చారు.సంతానం లేని దంపతులు ,వివాహం కానివారు .అనారోగ్యవంతులు కొడి ముందకోసం బారులు తీరారు.ధ్వజారోహణం అనంతరం అర్చకులు కొడిముద్దను ప్రసాదంగా అందజేశారు.కార్యక్రమం అనంతరం తిరిచి ఉత్సవం వైభవంగా నిర్వహించారు . ఈకార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు.కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి, బెజవాడ శ్రీనాద్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు. సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ సంతోష్‌రెడ్డి గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

సంగం మార్చి 27 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారాములు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త ముత్యాల తలంబ్రాలు.... మంగళవాయిద్యాలు..... వేదమం త్రోచ్చరణ నడుమ మండలంలోని పంచేడు గ్రామంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీరామ నవమి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .టిడిపి నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి జడ్పిటిసి సూరా ప్రదీప పీటలపైన కూర్చుని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజ లు కళ్యాణంలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి పరవశించారు.కళ్యాణం సమయంలో పానకం, వడ పప్పు భక్తులకుఅందజేశారు. సూరా శ్రీనివాసులురెడ్డి ఇంటి వద్ద గ్రామ ప్రజలకు అన్న ప్రసాదం పంపిణి చేశారు.

శేషవాహనంపైన కోదండరాముడు

బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని సీతాలక్ష్మణసమేతుడైన కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని గజమాలలతో అత్యంత సుందరంగా అలంకరించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు.శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడుతు కనిపించింది.ఆలయ వ్యవస్థాప ధర్మకర్తదొడ్ల మురళీ కృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.బెజవాడ నరేష్ చంద్రారెడ్డి , బెజవాడ శ్రీనాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండుగగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

కోట,మార్చి27 ప్రభాతవార్త శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్యామ్ సందరపురంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం దేదీప్య మానంగా సాగింది. పండితులు వేదమంత్రాల వల్లస్తుండగా స్వామి వారి పాదాల చెంత అక్షింతలు వేసి కళ్యాణ క్రతువును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు మంగళ్యధారణ చేశారు. ఈ మహోత్సవాని తిలకించేందుకు భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకు న్నారు. నిర్వాహా కులు ఏర్పాటు చేసిన అన్న ప్రదాన్ని స్వీకరించారు. పండరి భజన కార్యక్రమం అందరిని ఏంతోగానో ఆకట్టుకుం ది.ఆలయ కమిటి సభ్యలు వెంకటేశ్వర్లు, నందమోహన్, రామూర్తి, కృష్ణ,మధు, బాలజీ, సేన, తదితరులు పాల్గొన్నారు. కోటలో విష్ణు ఆలయంలో కూడా శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.అక్కడ కూడా ఆలయంలో శ్రీసీతారామ కళ్యాణం ఏంతోవైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.కోట, విద్యానగర్‌లోల్ల శ్రీరామనవమి వేడుకలు ఏంతో వైభవంగా జరిగాయి.

ఎమ్మెల్యేకి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఖాజా మస్తాన్

కావలి, మార్చి 27 ప్రభాతవార్త : కలిగిరి మండలం, ఎరుకులరెడ్డిపాలెం టిడిపి నేత షేక్.ఖాజా మస్తాన్ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఖాజా మస్తాన్‌ను ఆప్యాయంగా పలకరించి పలు విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

తీవ్రమైన తల గాయం నుంచి కోలుకున్న బాలుడు

- కిమ్స్ మల్టీ స్పెషాలిటీ బృందం విజయవంతమైన చికిత్స
- వైద్యుల కృషితో ప్రాణాపాయం నుంచి బయటపడిన బాలుడు

నెల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం పెనుబల్లి గ్రామం బుచ్చిరెడ్డిపాలెం మండలం నెల్లూరు జిల్లాకు చెందిన దువ్వూరు మదన్ తండ్రి వెంకటరమణయ్య 15 సంవత్సరాల బాబుకు ఈనెల 16న రోడ్డు దాటు తున్న సమయంలో యాక్సిడెంట్ జరిగింది. అక్కడే స్పృహ కోల్పోయిన బాబును మా హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ అత్యవసర విభాగానికి తీసుకొని వచ్చారు. ఎమర్జెన్సీ డిపార్టుమెంట్‌లో హెచ్ఓడీ - ఎమర్జెన్సీ డాక్టర్ వి.శివరామకృష్ణ బాబుని పరీక్షించగా తల వెనుక భాగాల, కుడివైపున గాయాలు అవి ఉన్నాయి, వాటి వలన అబ్బాయి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాడు. ఫిట్స్ కూడా వస్తూ ఉన్నాయి. బాబుని అత్య వసర పరిస్థితుల్లో ఇంటుబెట్ చేసి వెంటిలేట్ చేయడం జిగింది. తలకు స్కాన్ చేయగా పుర్రె ఎముక చిట్ల దంతో పాటు రక్తం గడ్డకట్టడం, మెదడువాపుకు గురవడం గమనించారు. ఆ బాబుని మెడికల్ ఐసీయూలో మా యొక్క ఇంటెన్సివ్ కేర్ వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణలో ఉంచి వైద్యం అందించారు. ఆధునిక పరికరాలతో నిరంతర మానిటరింగ్ చేశారు. పీడియాట్రిషన్లు, న్యూరాలజిస్టులు, న్యూరోసర్జన్లు కలిసి సమన్వయంతో చికిత్స అందించారు. బాబుని వెంటిలేటర్ మీద ఉంచి మెడికల్ ఐసీయూలో వైద్యం అందిస్తున్నటువంటి సమయంలో బాబుకి యూరిన్లో రక్తం రావడం, ఫిట్స్ రావడం అటువంటి సమస్యలు తలెత్తినప్పటికి మా యొక్క నిపుణులైనటువంటి వైద్య బృందం ఆ సమస్యలకు తగినటువంటి వైద్యం అందించి బాబుని సురక్షితంగా ఉంచారు. బాలుడి ఆరోగ్యం క్రమంగా మెరుగు పడింది. 3వ రోజున విజయ వంతంగా వెంటిలేటర్ నుండి తొలగించాము. బాబు మా యొక్క ట్రీట్మెంట్‌కి భాగా స్పందించి ఈ రోజు డిశ్చార్జ్ అయ్యే సమయానికి ట్యూబ్ ద్వారా ఆహారం తీసుకుంటున్నాడు. చక్కగా మాటలకు స్పందిస్తు న్నారు. నడవగలుగుతున్నాడు. ఈ కేసు ద్వారా తీవ్రమైన మెదడు గాయాలు కూడా ఆధునిక వైద్య సదు పాయాలతో, సమయానుకూల చికిత్సలో విజయవంతంగా నిర్వహించవచ్చు అని నిరూ పితమైంది. ఇటు వంటి అపాయకర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఎంతో క్లిష్టమైనటువంటి చికిత్సలను కూడా మన కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు నందు మా యొక్క వైద్య బృందం డాక్టర్ మురార్జి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ హెచ్ఓడీ - ఎమర్జెన్సీ డాక్టర్ వి.శివరామకృష్ణ, హెచ్ఓడీ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వి.జగదీష్, సీనియర్ న్యూ రో సర్జన్ డాక్టర్ సి.కృష్ణమోహన్‌రావు, డాక్టర్ నవీన్ నియోనటాలజిస్ట్, డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, డాక్టర్ హిమబిందు పీడియాట్రిషన్ చే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవచ్చని మహా నగరాలకు వెల్లవలసిన అవసరం లేకుండా మన నెల్లూరులోనే కిమ్స్ హాస్పిటల్‌లో క్లిష్టమైనటువంటి చికిత్సలను కూడా వైద్యం లభిస్తుందని ఈ పత్రిక సమాచారం ద్వారా తెలియజేస్తున్నాము. ఇటువంటి క్లిష్టమైన చికిత్సలను విజయవంతం చేసి బాబును ఆరోగ్యంగా డిశ్చార్జి చేస్తున్నందుకు మా యొక్క వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ద్వారా అభినందిస్తు న్నాము. యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ వంచి రీజినల్ సీఓఓ, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేదగిరిపై ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 27, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి యున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా నరసింహకొండ రోడ్డు మార్గాన ఉన్న దశావతార విగ్రహాలలో ఒకటైన రామావతారం విగ్రహం వద్ద విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ అర్చకులు, అధికారులు వినకత్రలు పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు మాధవగిరి వెంకట కృష్ణమాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చూసిన కొద్దీ పుణ్యం.. చేసిన కొద్దీ భాగ్యం

- అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

కోవూరు, మార్చి 27ప్రభాతవార్త : కోవూరులోని శ్రీ దక్షిణాముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆలయంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రుత్విక్కులు శ్రీకాంతాచార్యులు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం అనేది కేవలం ఒక పౌరాణిక ఘట్టం మాత్రమే కాదని, అది లోక కళ్యాణం కోసం జరిగే పవిత్ర సంకల్పం అన్నారు. ప్రతి ఏడాది చైత్రశుద్ధ నవమి నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రామాయణ పరమార్థం ప్రకారం రాముడు ధర్మానికి నిలువెత్తు రూపమని, సీతాదేవి సాక్షాత్తు లక్ష్మీస్వరూపమని లోక కళ్యాణ కార్యం జరగడానికి సీతారాముల వివాహం ఒక ప్రధాన కారణమన్నారు. అందుకే ఈ కళ్యాణం చూడడం వలన లోకంలోని అశాంతి నశించి సుభిక్షం జరుగుతుందని నమ్మకం. ఈ కారణంతోనే సీతారాముల కళ్యాణాన్ని లోక కళ్యాణ కార్యక్రమం అంటారని భక్తులకు వివరించారు. భార్యాభర్తలు ధర్మమార్గంలో నడిస్తే ఆ ఇల్లు రామరాజ్యం అవుతుందని చెప్పడమే ఒక పరమార్థం అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ తంతువును అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులకు వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు కడు కమనీయంగా నిర్వహించారు. రుత్విక్కులు నందకిషోర్ స్వామి, పద్మనాభ స్వామి, ఫణీంద్ర స్వామి, సుబ్బయ్య స్వామి,తదితరులు ఉన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో బాబాకు విశేషాలంకరణ ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనామి పండుగ సందర్భంగా బాబా వారికి విశేష అలంకరణ పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో హనుమత్ లక్ష్మణ సమేత సీతారాముల వారికి ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జైశ్రీరామ్ నామస్మరణ చేస్తూ కళ్యాణాన్ని తిలకించి అన్నప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ రెడ్డి, రోహిణి, మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఉప పీఠంలో శ్రీరామ రామ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ సమేత సీతారాముల వారికి ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో, నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ సునీల్ కుమార్ నగర్‌లో ఉన్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా హనుమంతుల వారికి విశేష అలంకరణ ప్రత్యేక పూజలు హోమాలు ఘనంగా నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కన్నుల పండువగా సీతారాములు కళ్యాణం

- పెద్దఎత్తున అన్నదానం

కోవూరు, మార్చి 27ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో చైత్రశుద్ధి నవమి శుక్రవారం ప్రాత:కాలమునే స్వామివారికి అభిషేక పూజలను ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని రుత్విక్కులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కడు కమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ సజావుగా సాగడానికి సీతారాముల జీవితం ఒక ప్రత్యక్ష పాఠం లాంటిదన్నారు. కష్టనుష్టాల్లో ఒకరికొకరు తోడుగా ఉండడం, త్యాగనిరతి, పరస్పర గౌరవంతో ఎలా ఉండాలో ఈ కళ్యాణం గుర్తు చేస్తుందన్నారు. అనంతరం కళ్యాణ క్రతువును వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులకు ఆలయ పున:నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, దేవస్థాన మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

నెల్లూరు,మార్చి27 ప్రభాతవార్త-విద్య గ్లోబల్‌స్టార్ కొణిదల రామ్‌చరణ్ తేజ్ జన్మదిన వేడుకలను శుక్రవారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని జనసేన పార్టీనగర కార్యాలయంలో ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, కార్య కర్తలు, మోగా అభిమానుల సందోహాలనడుమ సుజయ్‌బాబు భారీ కేక్‌ను కట్‌చేసి వారి అభిమానాన్ని చా టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిత్ర పరిశ్రమలో మెగాస్టార్‌చిరంజీవి వారసునిగా అరంగేట్రం చేసినా తన సొంత శ్రమతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సాధించటం జరిగిందన్నారు. అలాగే తెలుగుచిత్ర సీమను గ్లోబల్ స్థాయికి తీసుకువెల్లిన ఘనత రామ్‌చరణ్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. రామ్‌చరణ్ నటించినతాజా చిత్రం పెద్ది ఘనవిజయం సాధించాలని ఆయన కోరారు. అలాగే తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు రామ్‌చరణ్ మద్దతుగా నిలువటం అభినందనీయమని, పవన్, రామ్‌చరణ్‌ల కలయిక కలకాలం నిలవాలన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉత్తమ చిత్రాల్లో నటించి అందరిమన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. నాయకులు బోబ్బేపల్లి సురేష్, ఆలియా, శనివారపు అజయ్, సాయి మోహన్, చిత్తూరు రాము, సాయిబాబు, కిషోర్, సురేష్, శ్రీనివాసులు, చుక్కల భీమయ్య, వెంకటరమణ, ప్రభు, బాలు, శేషయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

డిసిఎం పవన్‌కళ్యాణ్ ఆశయాలు కొనసాగిస్తాం

కావలి, మార్చి 27 ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగిస్తామని జనసేన పార్టీలో నూతనంగా త్వరలో చేరనున్నట్లు అల్లూరు వైసిసి సీనియర్ నాయకులు దేవరకొండ శశికుమార్ తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో వుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్‌తో కలసి దేవరకొండ శశికుమార్ మాట్లాడారు. డిప్యూటి సిఎం ఈ రాష్ట్ర కోసం, రాష్ట్ర ప్రజల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు కల్పిసుతన్న సౌకర్యాలు ఎవరు చేయలేని విధంగా చేపట్టడం జరుగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ రాష్ట్రం కోసం పవన్ కళ్యాణ్ కృషి చేయడం జరుగుతోందన్నారు. అల్లూరులో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ ఇన్‌చార్జ్ సుధాకర్ సమక్షంలో పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆళహరి సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసే క్రమంలో పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ ఆయనకు ఎల్లవేలలా అండగా ఉంటుందన్నారు. అల్లూరులో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని చేప్పటి దేవరకొండ శశికు మార్‌ను పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. సుధాకర్ దేవరకొండ శశికుమార్‌ను ఘనంగా సత్కరించారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

చిల్లకూరు, మార్చి 27, ప్రభాతవార్త మండల పరిధిలోని తమ్మిన పట్నం గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి దీంట్లో భాగంగా మూడవ రోజు సీత రామకళ్యాణం ఆరుబయట ఘనంగా నిర్వ హించారు భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి అమ్మవారిని తిలకించారు. అనం తరం స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మవారి కళ్యాణానికి ముఖ్య అతిథిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఒ జగదీష్ పటేల్ దంపతులు వ్యవహరించారు. మధ్యాహ్నం ఆదాని పోర్టు వారి సౌజన్యంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గజ వాహనంపై స్వామి అమ్మవార్లు కొలువుదిరి మాడా వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపు సాగింది. పోర్టు వైస్ చైర్మన్ వేణు గోపాలు ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేసారు. రాత్రి భక్తుల వినోదం కోసం చిన్నారులచే భరతనాట్యం కూచిపూడి నృత్యం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలకు ఆలయ చైర్మన్ కోట సతీష్ యాదవ్, గిరికృష్ణ, కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చెత్త రిక్షాల పేరుతో లక్షలాది రూపాయిల ప్రజా ధనం వృధా

..ఇప్పటికే పాత యంపీడీఓ కార్యలయంలో తుప్పపడుతన్న రిక్షాలు
..మరలా కోత్తగా యంపీడీఓ కార్యలయానికి చెత్త రిక్షాలు
..అధికారుల పనితీరుకు అద్దం పడుతున్న వైనం

రాపూరు,మార్చి27ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలను స్వచ్ఛంగా వుంచేందుకు చెత్త రిక్షలను పంపిణీ చేస్తుంది. అయితే రాపూరు మండలంలో ఇప్పటికే వున్న చెత్త రిక్షాలను పంచాయితీలో వినియోగించక అవి మూలన పడివున్నాయి. అయితే ప్రస్తుతం మరలా జిల్లా అధికారులు రాపూరు మండలానికి కోత్తగా చెత్త రిక్షాలను పంపిణీ చేశారు. దీనివల్ల ఎంతో ప్రజా ధనం వృధా అవుతున్నట్లు ప్రజలు వాపోతు న్నారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో సుమారు 20కి పైగా చెత్త రిక్షాలను గతంలో రాపూరు పంచాయితీకి పంపిణీ చేసింది. అయితే ఆ రిక్షాలు వచ్చిన నాటి నుండి నేటి వరకు వాటిని నిర్వహించేందుకు ప్రత్యేకంగా పంచాయితీ అధికారులు సిబ్బందిని నియమించలేదు. దీంతో అవి పాత మండల ప్రజా పరిషత్ కార్యలయంలో మూలన పడి పోయాయి. ప్రస్తుతం మరలా మండలంలోని పలు పంచాయితీలో పారిశధ్యం నిర్వహణ పేరుతో మరో 11 రిక్షాలు మండల కార్యలయానికి చేరుకున్నాయి. అయితే ఎంతో ఖర్చు పెట్టి పంచాయితీకి ఇచ్చిన రిక్షాలు మూ లనపడి వుంటే వాటిని వినియోగించకుండా మరలా చెత్తా రిక్షాలను తీసుకోని రావడంలో అధికారుల వైఖరి ఎంటో ఆర్థం కావడం లేదు. రాపూరు పంచాయితీలోని చెత్త రిక్షాలను మరో పంచాయితీకి అందజేస్తే ఉపయోగం వుంటుంది. లేకుంటే అవి పూర్తిగా పాడయ్యే ప్రమాదంవుంది. దీనికితో డు పంచాయితీకి వచ్చిన అన్నిరిక్షాలు కూడా వాడకుండా వుండ టంతో అవి పూర్తిగా నిరు పయోగంగా వున్నా యి. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారులు స్పందించి రాపూరు పంచా యితీకి పంపిణీ చేసిన చెత్త రిక్షాలు అన్నింటికి సిబ్బందిని నియమించి వాటిని వినియో గంలోకి తీసుకురా వాల్సిన అవసరంవుంది.లే కుం టే ఇక్కడ వున్న చెత్త రిక్షాలను మరోపంచాయితీకేటా యించి అవి ఉపయో గపడేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.